# గూడూరు డివిజన్

## శ్రీ చెంగాళమ్మ సన్నిధిలో సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి



సూళ్లూరుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవిని ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన ఆయనకు అసిస్టెంట్ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి దేవస్థానం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు తాటిపర్తి ఆది నారాయణరెడ్డి, నూతలపాటి శ్రీనివాసులు, చెన్నకేశవరావు, రాచర్ల కృష్ణమూర్తి, బూరగ మనోహర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### నిత్యాన్నదానానికి రూ.50 వేలు విరాళం

శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రూ.50,116 విరాళం ఆదివారం అందింది. నెల్లూరుకి చెందిన కె.రామసుబ్బయ్య విరాళాన్ని అసిస్టెంట్ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మికి అందజేశారు.

## గ్రంథాలయంలో చదువు అంటే ఇష్టం కార్యక్రమం



వెంకటగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త
గ్రంథాలయంలో చదివితే ఇష్టం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాల యానికి వచ్చి చదువుకోవాలని సూచించారు. టీవీలు సెల్ ఫోన్లు పక్కనపెట్టి అందరూ గ్రంథాలయాలకు రావాలని సూచించారు. గ్రంథాలయ అధికారి అంజయ్య, సహాయ అధికారిని లీలావతి పాల్గొన్నారు.

## కోటలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు



కోట, నవంబర్ 24 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలు కోటలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, అధ్యక్షుడు రమేష్, సీనియర్ నాయకులు బాబురెడ్డి విచ్చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఉపాధ్యాయుల పక్షాన నిలబడి అనేక సమస్యలపై అనేక పోరాటాలు సాగించి ఎన్నో హక్కులను పొందడం జరిగిందన్నారు. యుటిఎఫ్ తరపున ఎంతోమంది ఎంఎల్‌సిలను చట్టసభలకు పంపి, చట్టసభల్లో ఉపాధ్యాయుల సమస్యలను వివరించడం జరిగిందన్నారు. ఎల్లప్పుడూ యుటిఎఫ్ ఉపాధ్యాయుల తరపున నిలబడుతుందన్నారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల అధ్యక్షులు మువ్వల మనోహర్, భాస్కర్, నూమాయిష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధిలో యుటిఎఫ్ కీలక పాత్ర

### జిల్లా సహా అధ్యక్షులు సూర్య ప్రకాష్



వెంకటగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త
ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధిలో యుటిఎఫ్ కీలక పాత్ర పోషిస్తొందని ఆ సంఘం జిల్లా సహా అధ్యక్షులు కె ఎస్ బి సూర్యప్రకాష్ తెలిపారు. ప్రాంతీయ శాఖల యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు, మండల మహాసభలు వెంకటగిరి పింజల వీరయ్య ఫంక్షన్ హాల్ నందు అట్టహాసంగా జరిగాయి. యుటిఎఫ్ పతాకంను సీనియర్ కామ్రేడ్ రిటైర్డు ఉపాధ్యాయుడుపి రాధాకృష్ణ రెడ్డిచే ఆవిష్కరింపజేయడం, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి ఎం. కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా ఉపాధ్యాయ ఉద్యమం అజరామంగా అవినీతికి వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేస్తున్నామని తెలిపారు. అంతే స్థాయిలో ప్రభుత్వ బడులలో చదువుతున్న పేద బిడ్డలకు న్యాయమైన, నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ అదే విధంగా విద్యారంగా అభివృద్ధికి ఎప్పటికప్పుడు ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం తీసుకెళ్లి పరిష్కారం చేయడానికి కృషి చేసిందన్నారు. ప్రభుత్వాలు ఏదైనా ఉద్యోగ ఉపాధ్యాయులకు జరిగే అన్యాయాలను ఎదిరిస్తూ రాష్ట్రంలో లక్షా మూడు వేల సభ్యత్వములతో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా యుటిఎఫ్ నిలిచిందని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి ఎం కుమార్ స్వామి మాట్లాడుతూ సంబరాలలో యుటిఎఫ్ వెంకటగిరి ప్రాంతీయ మండల శాఖలు అన్ని పరాటాలను ధర్నాల్లోనూ ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నారని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో వెంకటగిరి ప్రాంత నాయకులు చాలా ఎక్కువగా కృషి చేస్తున్నారని సామాజిక స్పృహంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన పేద విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఎదురైనా కూడా పెద్ద ఎత్తున విరాళాలు సేకరించడంలో యూటీఎఫ్ పాత్ర కూడా ఎక్కువగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడంలో వెంకటగిరి ప్రాంతీయ మండల శాఖలో అద్భుతంగా పనిచేశాయని గుర్తు చేశారు. జిల్లా కార్యదర్శులు మోహన్ బాబు, విజయ కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తగ్గిస్తూ ఉన్నత పాఠశాలలకు మెన్షన్ చేయడం లాంటి జీవో 117 ను రద్దు చేయాలని, ఉపాధ్యాయులు ఉద్యమాలు చేపడితే అది ఎలా

## ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాం

### - అసిస్టెంట్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ ఊహశ్రీ



సూళ్లూరుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త
ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మద్యం విక్రయాలను చట్ట బద్ధంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని అసిస్టెంట్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ ఊహశ్రీ అన్నారు. ఆదివారం ఆమె ప్రత్యేక స్క్వాడ్ సిఐ బాలకృష్ణతో కలిసి పట్టణంలోని షాపుల సమయపాలన, ఇతర అంశాలపై స్వయంగా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాల మేరకు తాము పనిచేస్తున్నామన్నారు. బెల్టు షాపులను అరికట్టేందుకు ప్రత్యేకంగా బృందాలను వేసి దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే సూళ్లూరుపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో బెల్టుషాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేశామన్నారు. ప్రస్తుతం మద్యం షాపుల అనుబంధంగా ఎటువంటి రూమ్ పర్మిషన్ ఇవ్వలేదని ఆమె తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ వల్ల కొన్ని షాపులు సక్రమంగా జరగడం లేదన్న ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ ప్రభుత్వం ఇస్తున్న పర్సంటేజీల వలన కొన్ని షాపులకు కష్టతరంగా ఉందన్నారు. ప్రభుత్వం త్వరలోనే దీనిపై సముచిత నిర్ణయం తీసుకుంటుందేమో అని ఆమె చెప్పారు.

## టీడీపీలోకి భారీగా చేరికలు



నాయుడుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త
సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, జిల్లా టిడిపి అధ్యక్షులు నరసింహయాదవ్ సమక్షంలో నాయుడు పేట టిడిపి కార్యాలయంలో ఆదివారం అత్తివరం గ్రామానికి చెందిన పాల్బూరు పెద్దచెంగయ్య యాదవ్, చిన్న చెంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో అత్తివరం, కారూరు గ్రామాల నుంచి టిడిపిలోకి భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే ముమ్మాయిపాలెం గ్రామం నుంచి సర్పంచ్ శంకు సుజాత, మహేంద్ర, ఎన్.నాగభూషణం, పి.విశ్వనాథ్, పి.నాగార్జున, పి.గోవర్ధన్, తదితరులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌నాయుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా బిసిసెల్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య, యువనాయకులు కాటూరి కోటేశ్వరరావు, సూరిరెడ్డి, చంద్రమోహన్, కార్తీక్‌రాజు, నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్‌చే పలు సేవా కార్యక్రమాలు



గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త
లయన్స్ క్లబ్ గూడూరు వైజేపీ, టౌన్ డి ఆర్ డబ్ల్యు కాలేజ్ నందు డిస్ట్రిక్ గవర్నర్ ఆఫీషియల్ విజిట్ సందర్భంగా లయన్స్ క్లబ్ గవర్నర్ ఎం గౌతం, క్యాబినెట్ సెక్రటరీ జనార్దన్ రావు, క్యాబినెట్ ట్రెజరర్ హనుమంత రావు పాల్గొని ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ నేర్పిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసారు. అలాగేవై గురునాథం మహిళలకు చీరలు పంపిణీ చేసారు. మురళి నాయుడు స్కూల్ పిల్లలకు బుక్స్ మెటీరియల్ అందించారు. శీను యాదవ్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. సుబ్రహ్మణ్యం అడవిలో వినాయకుడు గుడికి రిఫ్రజెంటర్ అందించడం జరిగింది వై జె పి క్లబ్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ చిలపూరు శేషమ్మ స్కూలు నందు కుట్టు శిక్షణ ట్రైనింగ్ కొరకు కుట్టు మిషన్ బహుకరించారు. వి చంద్రశేఖర్ రెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ నందు తల్లి పిల్లలకు పౌష్టిక ఆహారం, పిల్లలకు దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ రీజన్ చైర్మన్ ఆర్ వి రావు, పసుపులేటి ప్రసాద్, రాజేంద్రప్రసాద్, సాయి ల్యాబ్ అధినేత మురళి, పీవీ శివరాం, వై వెంకటేశ్వరరావు, ఎస్ ఎల్ ఎన్ స్వామి, మురళి రాజు, అయ్యావుల రోజా, ఆర్ ప్రభావతి, ఉమా లక్ష్మి , కుట్టు టీచర్ కావేరి సూళ్లూరుపేట నుండి జోన్ సెక్రెటరీ, జానకి, జగదీష్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణదారులు నిబంధనలను పాటించాలి

### ఏడిఏ ఎం నాగార్జునసాగర్

వెంకటగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త
ఎరువుల దుకాణదారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఏ డి ఏ ఎం నాగార్జున సాగర్ తెలిపారు . మండలంలోని ఎరువుల షాపులను సహాయ వ్యవసాయ సంచాలకులు నాయుడుపేట, వెంకటగిరి డాక్టర్ ఎం సుచేంద్ర ప్రసాద్ మరియు డాక్టర్ ఎం. నాగార్జున సాగర్ వారు తనిఖీలను నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ప్రతీ ఒక ఎరువుల డీలరు ఖచ్చితముగా ఓ ఫారములను వారి యొక్క ఎరువుల లైసెన్సు నందు నమోదు పరుచుకుని వ్యాపార లావాదేవీలను నిర్వహించవలెనని, నిర్దేశించిన ధరలకంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి వెంకటగిరి పి.సుజాత , డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా భార్గవ రామ బ్రాహ్మణ వన సమారాధన



బాలాయపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త
భార్గవ రామ బ్రాహ్మణ సేవా సంఘం, వెంకటగిరి వారు కార్తీక మాసం సందర్భంగా వనసమారాధన కార్యక్రమం సిద్దగుంట వేంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనంబేడు వాసుదేవరావు, ఆర్బిఎం ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రావినూతల శివకుమార్, గురు స్వామి, కిరణ్ స్వామి, ఎస్ ఎస్ ఎస్ ఆర్ వి బాబి శాస్త్రి, విద్యాసాగర్, గుణ సాయిలను సన్మానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అనంతరం బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కిస్టిపాటి విశ్వప్రసాద్, కార్యదర్శి వనం మణికంఠ, కోశాధికారి చెంబురి గిరిధర్, జి ఎన్. కోటేశ్వర రావు, మదనంబేడు సురేష్, తెలుగు టీచర్ శ్రీనివాసులు, కరుణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం సభ్యత్వ నమోదు నా లక్ష్యం

### డాక్టర్ దారా అంకయ్య



ఓజిలి, నవంబర్ 24, ప్రభాతవార్త
ఓజిలి మండలం కురకొండ గ్రామ పంచాయతీలో వంద శాతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పూర్తి చేసే విధంగా తాను కృషి చేస్తానని, సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ సూళ్లూరుపేట తెదేపా ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యంల ప్రోత్సాహంతో కురగొండ గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు తన శక్తి వంచన మేర కృషి చేస్తానని డాక్టర్ దారా అంకయ్య అన్నారు. ఆదివారం కురగొండ గ్రామ పంచాయతీలో ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సభ్యత్వం నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్. దారా అంకయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలు పార్టీ అని,ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఆయనతోపాటు పంచాయతీలోని తెదేపా నాయకులు కార్యకర్తలు, ప్రజలు, టిడిపి అభిమానులు ఉన్నారు.

## ఎన్‌బికెఆర్‌లో ఘనంగా ఎన్‌సిసి దినోత్సవం



కోట, నవంబర్ 24 ప్రభాతవార్త
ఎన్‌సిసి క్రమశిక్షణ, జాతీయభావం, ఐక్యత నినాదం.. ఇలా ఎన్నో ఉద్దేశాల సమూహం, విద్యా ర్థులు, యువతకు మార్గదర్శకంగా ఉత్తమ పౌరు లుగా ఎదిగేందుకు దోహదం చేస్తుందని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఎన్‌సిసి యూనిట్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి శిక్షణా తరగతుల్లో మ్యాప్ రీడింగ్, సాయుధ శిక్షణ, సమాజ సేవ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫీసర్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎన్‌సిసి యూనిట్ ఆధ్వర్యంలో క్యాడెట్లు మొక్కలు నాటారు. ఆ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గోవిందయ్య పాల్గొన్నారు.

## సీనియర్ అడ్వకేట్ రామచంద్రారెడ్డి మృతి



సూళ్లూరుపేట, నవంబర్ 24 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలో సీనియర్ అడ్వకేట్‌గా పేరొందిన అంబటి రామచంద్రారెడ్డి ఆదివారం మృతిచెందారు. ఆయన సీనియర్ అడ్వకేట్‌గా, కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. అప్పటి మంత్రి పసల పెంచలయ్యతో ఆయన సన్నిహితంగా ఉండేవారు. రామచంద్రారెడ్డి మృతి పట్ల సూళ్లూరుపేట బార్ కౌన్సిర్ వారు సంతాపం వ్యక్తం చేశారు. పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించి నివాళి అర్పించారు.

## బాధితులకు ఆర్థికసాయం



వాకాడు, నవంబర్ 24, ప్రభాతవార్త
విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి పూరి గుడిసె దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు వాకాడు మండలం రావి గుంట పాలెం గ్రామంలో నివసిస్తున్న బల్లి ప్రసాద్, కృష్ణమ్మల శనివారం రాత్రి నిద్ర వస్తున్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి పూరి గుడిసె దగ్ధమైంది, కట్టుకున్న బట్టలతో ఆ దంపతులు బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు బుజిగేంద్ర రావు, నాయకులు చిరంజీవి, మస్తానయ్య లు వారిని పరామర్శించి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కు జరిగిన సంఘటన గూర్చి వివరించారు, వెంటనే ఎమ్మెల్యే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చెయ్యాలని సూచించడంతో, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకుడు సన్నారెడ్డి, విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఆదివారం అందించారు.

## గివింగ్ హ్యాండ్స్ సంస్థచే ఆర్థికసాయం



మండల పరిధిలోని తీపలపూడి దళితవాడకు చెందిన బల్లి ప్రసాద్, కృష్ణమ్మకి చెందిన పూరిల్లు శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కావడంతో ఆ కుటుంబానికి గివింగ్ హ్యాండ్స్ సంస్థ అండగా నిలిచి ఆదివారం 10 వేలు రూపాయల నగదు, నిత్యం సరుకులను సంస్థ ప్రతినిధి అవినాష్, కోచాధికారి జగదీష్, సభ్యులు తిన్నెలపూడి మహేంద్ర చేతుల మీదుగా అందజేశారు. రోడ్డును పడ్డ నిరుపేద కుటుంబానికి గివింగ్ హ్యాండ్స్ ద్వారా అండగా నిలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గివింగ్ హ్యాండ్స్ సంస్థకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

### - హత్యచేశారంటూ కుటుంబీకుల ఫిర్యాదు !!



వి.కోట, నవంబర్ 24 ప్రభాతవార్త
మండలంలోని కొంగాటం పంచాయతీ సి.ఎల్లాగరం గ్రామంకు చెందిన సుభాన్ సాబ్ కుమారుడు నవాజ్ (26)అనే యువకుడు కన్పించకుండా పోయి అనుమానాస్పద రీతిలో మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అయితే నవాజ్‌ను హత్య చేశారని కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికులు, కుటుంబీకుల కథనం మేరకు వివరాలిలా.. కొంగనపల్లికి చెందిన సర్దార్ అనే వ్యక్తి ఇదే గ్రామంలో మరో వ్యక్తి దగ్గర నవాజ్ అనే యువకుడికి లక్ష రూపాయల అప్పు ఇప్పించాడు. ఇందులో యాభైవేల రూపాయలు నవాజ్ తిరిగి చెల్లించాడన్నారు. మరో యాభైవేల అప్పు చెల్లించలేదన్నారు. దీంతో అప్పు ఇచ్చిన వ్యక్తి నుంచి సర్దార్‌కు ఇబ్బందులు రావడంతో అతను గురువారం సాయంత్రం రామకుప్పం మండలం కొంగనపల్లి వద్ద గల పాలారు నది వద్దకు చేపల వేట కోసమని చెప్పి నవాజ్‌ను తీసుకెళ్లినట్లు తెలిపారు. అయితే ఏ జరిగిందో తెలియదు గానీ ఆదివారం నవాజ్ మృతదేహం పాలారు నది వద్ద కన్పించింది. అయితే సర్దార్ తమ కుమారుడ్ని బాగా తాగించి అతని తలపై కొట్టి హత్య చేసి ఉంటాడని కుటుంబీకులు అనుమానిస్తున్నారు. కాగా నవాజ్ తల్లి తమ కుమారుడి ఆచూకీ తెలియడం లేదని సర్దార్ కుటుంబీకులను కలసి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో సర్దార్ ఇంట్లో నుంచి పరారైనట్లు సమాచారం. వి.కోట పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పంచనామానిమిత్తం పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పూర్తి విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ప్రజల స్పందన ఉత్సాహాన్ని నింపుతోంది

### -అమరరాజ ఛైర్మన్ గల్లా జయదేవ్



తిరుపతి(రవాణా),నవంబర్ 24ప్రభాతవార్త:
సనాతనధర్మం గురించి నేటి యువత, ప్రజలకు అర్థమయ్యేరీతిలో చిత్రంనటించి విడుదలైన "దేవకీనందనవాసుదేవ"కు ప్రజల నుండి వస్తున్న స్పందన ఉత్సాహాన్నిస్తోందని మాజీ ఎంపి, అమరరాజసంస్థల ఛైర్మన్ గల్లాజయదేవ్ తెలిపారు. ఆయన కుమారుడు గల్లా అశోక్ నటించిన ఈ చిత్రం పబ్లిసిటీ తక్కువగా ఉన్నా అన్ని వర్గాల ప్రేక్షకులు ఈ చిత్రం చూసి విజయవంతం చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు. గల్లాఅశోక్ నటిం చిన దేవకీనందన వాసుదేవ చిత్రాన్ని ఆదివారం ఉదయం తిరుపతిలోని గ్రూప్‌థియేటర్స్‌లో నటుడు అశోక్‌తో కలసి తండ్రి జయదేవ్, సిద్దార్థగల్లా, హర్షగౌరినేని, నరసింహనాయుడు, బాలకృష్ణారెడ్డి, ఎంఆర్‌సిరెడ్డి, మునినాదం, బడిసుధాయాదవ్, బాబ్జిలతో కలసి చిత్రం వీక్షించారు. ఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని నిర్మించడం, యువనటుడు అశోక్ చక్కగా నటించారని అభినందించారు.

## ప్రభుత్వ అధికారులతో అధికార తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు!

పాలసముద్రం, నవంబర్ 24 ప్రభాతవార్త:
పాలసముద్రం మండలంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలని స్థానిక నాయకులు నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక నాయకులు ప్రజలతో సన్నిహితంగా వుంటే ఒకరిద్దరిని లక్ష్యంగా చేసుకుని వారికి పార్టీ సభ్యత్వ నమోదు బాధ్యతలు అప్పగించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో పాటు వెలుగు సంఘమిత్రలు ప్రజలతో సన్నిహితంగా మెలుగుతారు. సంఘమిత్రలు మహిళా సభ్యులకు బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడానికి సహకరిస్తే, ఉపాధి క్షేత్ర సహాయకులు పని లేని కూలీలకు ఉపాధి పనులు చూపించి వారికి కూలీ డబ్బులు వచ్చేలా చేస్తారు. వీరిద్దరికి ప్రజలతో వున్న ఆర్థిక లావాదేవిలను ఆసరాగా చేసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వీరిద్దరిని పార్టీ సభ్యత్వ నమోదులో కీలకంగా ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు తెలుగుదేశం నాయకులు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సంఘమిత్రలతో పార్టీ సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరించిన వారికే సంక్షేమ పథకాలు, ఉపాధి పనులు, డ్వాక్రా రుణాలకు అర్హులని ఒక్కసారి పార్టీ సభ్యత్వం తీసుకుంటే లైఫ్ ఇన్సురెన్స్ లభిస్తుందని ప్రచారం చేసి వారితో పార్టీ సభ్యత్వ నమోదు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి కొన్ని ఆడియో, వాట్సాప్ స్క్రీన్ షాట్లు ప్రస్తుతం మండలంలో చక్కర్లు కొడుతున్నాయి. మండలంలోని కొంతమంది కీలక దేశం నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు, సంఘమిత్రలకు డబ్బులు పంపించి వారికి పార్టీ సభ్యత్వ లక్ష్యాలు నిర్దేశిస్తున్నట్లు సమాచారం. వీరు చేసిన సభ్యత్వ నమోదు వివరాలను ప్రత్యేక వాట్సాప్ గ్రూపుల్లో మళ్ళీ పెట్టి ఈ మేరకు సభ్యత్వ నమోదు పూర్తి చేసినట్లు నాయకులకు సమాచారం అందించాలి. ఈ తంతంగం మొత్తం మండల స్థాయి అధికారులకు తెలిసినా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది మాత్రం తమ ఉద్యోగ భద్రత కోసం అధికార పార్టీ నేతలు చెప్పినట్లు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసుకుంటే మండల పరిధిలో కొంత మేరకు అధికారులు పార్టీ కార్యకలాపాలకు దూరంగా వుండే అవకాశం కన్పిస్తుంది.

## స్వామి అమ్మవార్లకు బిల్వ కుంకుమార్చనలు



శ్రీకాళహస్తి,నవంబర్ 24 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి ఏటా నిర్వహించే స్వామి వారికి లక్షబిల్వార్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తు న్నారు. ఆదివారం ఈ సేవల్లో ఆలయ ఇఓ బాపిరెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో స్వామికి లక్ష బిల్వాలతో, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నెల 30న ఈ కార్యక్రమాలు పూర్తి కానున్నాయి. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం మొదటి మూడు కాలాభిషేకాలు 4వ కాలం ప్రదోష కాలం అభిషేకం అనంతరం లక్ష బిల్వార్చన నిర్వహించబడుతుంది. భోళాశంకరునికి బిల్వాలంటే ఎంతో ఇష్టమని కాబట్టి లక్ష బిల్వాలతో అభిషేకించేందుకు ఈ పూజలు రూపకల్పన చేసినట్లు తెలిపారు.అలాగే అమ్మవారికి కుంకుమంటే ఎంతో ఇష్టమని కాబట్టి అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది ఈ పూజల్లో భక్తులు విశేష సంఖ్యలోపాల్గొంటున్నారు. ఆదివారం ఈ పూజలకు కూడా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ బద్దంగా స్వామి అమ్మవార్లతోపాటు శ్రీ-కాళ-హస్తులను ముస్తాబు చేస్తున్నారు. ఈ నెల 30న అష్టోత్తర కలశాభిషేకం సాయంత్రం స్వామి అమ్మవార్లను అంబారిపై ప్రదక్షిణలు నిర్వహించనున్నట్లు ఇఓ తెలిపారు.

## సత్యవేడులో వాహనాలను పట్టించుకునే దిక్కెవరు..?



న

సత్యవేడు, నవంబరు 24 ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడు, పరిసరాల్లో తిరుగుతున్న పలు వాహనాల్లో భద్రత ప్రయాణం అంతంత మాత్రమేనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్యవేడు నుంచి వయా వెంకటరాజుల కండ్రిగ, కన్నవరం, మదనంబేడు, పుదుకుప్పం, ఊత్తుకోట వరకు సుమారు 56 నుంచి 72 ఆటోల వరకు తిరుగు తున్నాయి. అదే విధంగా మాధర పాకం, కవరపేట, రాచపాళెం, పాలగుంట, చెరివి క్రాస్ వరకు ఆటోలను ఇష్టానుసారంగా తిప్పుతున్నారు. ఒక్కో ఆటోలో 15 నుంచి 18 మంది వరకు ప్రయాణికులను ఎక్కించుకుని నడుపుతున్నారు. భద్రత ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఇదిలా ఆటోలకు ఇన్సూరెన్స్, పర్మినెంట్ ఉండడం లేదు. దీనికి తోడు కొందరు ఆటోలు నడిపే వారికి లైసెన్సుల విషయం ఆ దేవుడికి ఎరుక, ఎఫ్‌సీలు కూడా చేయకుండా పలువురు ఆటో…నడుపుతున్నారు. దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగితే ఆటోలో ప్రయాణిస్తున్న వారికి భద్రత ఏమిటి అన్నది ప్రశ్నార్థకమే. ఇదిలా ఉండగా నాగలాపురం మండలం నందనం ఏటి నుంచి వందలాది ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. కొన్ని ట్రాక్టర్లకు ఎఫ్‌సీలు చేయకపోగా, ఇన్సూరెన్స్ చెల్లించిన దాఖలాలు కూడా లేవు. కొన్ని ట్రాక్టర్లకు నెంబర్లు కూడా అంతా గందరగోళమే. త్వరగా ఇసుకను తరలించాలని ట్రాక్టర్ డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూన్నరు. ప్రమాదం జరిగితే ట్రాక్టర్ల డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచారకరం డబ్బు సంపాదించుకోవాలని ఆశతో పోటీలు పడి ట్రాక్టర్లు దూసుకుపోతున్నాయి. తనిఖీ కేంద్రంలో ఉన్న పోలీసులు ఏ వాహనాన్ని ఆపి ఆ వాహనానికి సంబంధించిన రికార్డులను పరిశీలించడం లేదు. ఇసుక తరలించడానికి అనుమతి ఉందా…లేదా…. అనే విషయాలు మాత్రమే ఆరా తీస్తున్నారే తప్ప మిగిలిన రికార్డుల విషయం అటకెక్కిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.